పిల్లల కొరకు బైబిలు

బప ుమతులు

# యేసు గ్రుడ్డివానిని స్వస్థపరచుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest
Alastair Paterson

ద త్తత చేస ుకు న్న వారు: Ruth Klassen

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

బర్తిమయి అను గ్రుడ్డి భిక్షకుడు యెరికో పట్టణములో త్రోవపక్కను కూర్చుని భిక్షమడుగుకొనేవాడు. దయగల కొందరు మనుష్యులు ఇచ్చే నాణేలు, ఆహారముతో అతడు బ్రదికేవాడు. అతడు గ్రుడ్డివాడైనందుచేత పనిచేయలేక భిక్షమెత్తుకొనేవాడు.



ఒక దినమున అతడు త్రోవపక్కను కూర్చుండగా అనేకమంది నడుచుచున్న శబ్దమువిని అక్కడ ఏంజరిగిందో తెలుసుకోగలిగాడు.



నజరేయుడైన యేసు ఆ పట్టణమునకు వచ్చాడని అందుకే జనసమూహములు ఆయనను వెంబడిస్తున్నాయని అతడు తెలుసుకొన్నాడు.





"యేసూ, దావీదు కుమారుడా, నన్ను కరుణించుము" అని అతడు వేడుకొన్నాడు. యేసు మాత్రమే తనకు సహాయము చేయగలడని అతడు ఎందుకు అనుకొన్నాడు? బహుశా అతడు యేసు స్వస్థపరచిన కొంతమంది మూగ, చెవిటి, కుంటి మరియు తనలాంటి గ్రుడ్డివారి గురించి అతడు విని ఉంటాడు. అతడు గొప్ప ఆశతో మరలా "దావీదు కుమారుడా, నన్ను కరుణించమని" కేకలు వేశాడు.



ఒక విషయం బర్తిమయికి స్పష్టముగా తెలుసు, తాను యిప్పుడు సహాయం పొందుకోలేకపోతే ఇక తన జీవితమంతా గ్రుడ్డివాడిగానే మిగిలిపోవలసివస్తుంది. మరలా అదే త్రోవలో యేసు రాకపోవచ్చు.



అతడు యింకనూ కేకలు వేయుచుండగా ప్రజలు ఊరకుండుమని అతనికి సంజ్ఞలు చేశారు.



కాని బర్తిమయి తనను కరుణించమని మరి
ఎక్కువగా కేకలు వేసాడు. అకస్మాత్తుగా యేసు
ఆగి ఆ గ్రుడ్డివానిని తన యొద్దకు తెమ్మని
ఆజ్ఞాపించాడు. అక్కడున్న వారు అతనితో-
ధైర్యము తెచ్చుకొనుము, ఆయన (యేసు) నిన్ను
పిలుచుచున్నాడని
చెప్పారు.



అప్పుడు బర్తిమయి తన బట్టను తీసి పారవేసి, దిగ్గున లేచి యేసు వద్దకు వచ్చాడు.



"నేను నీకేమి చేయవలెనని నీవు కోరుచున్నావు?"
అని యేసు అతనిని అడిగాడు. నీవైతే యేసును ఏమి
అడిగి  ఉండేవాడివి? విస్తారమైన ధనమును,
వస్త్రములను ఇవ్వమని యేసును అడిగేవాడివా? వాటిని
గురించి బర్తిమయి చింతిస్తున్నాడా?



లేదు, గ్రుడ్డివాడైన బర్తిమయి యేసును బంగారము, వస్త్రముల గురించి అడుగలేదు. తనకు ఏమికావాలో బర్తిమయికి తెలుసు.



"ప్రభువా, నాకు చూపును దయచేయుము" అని బర్తిమయి యేసును వేడుకొన్నాడు. దేవుడు సృష్టించిన వృక్షములు, పక్షులను ఆయన సృష్టిని తన కన్నులతో చూడాలనుకొన్నాడు. తాను భిక్షమెత్తుకొనకుండ తనకు తానుగా బ్రదకడం కోసం తనకు చూపు కావాలనుకొన్నాడు.



అప్పుడు యేసు బర్తిమయితో-"నీవు వెళ్ళుము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని  చెప్పాడు."



వెంటనే వాడు చూపును పొంది
యేసును వెంబడించాడు. అది
బర్తిమయి జీవితములో ఒక
ప్రత్యేకమైన సందర్భం.
"దేవుడు నన్ను
అద్భుతముగా
బాగుచేశాడని"
అతడు
చెప్పగలిగాడు.





జరిగినదానిని చూచినపుడు
ప్రజలు దేవుని స్తుతించారు.
మరియొకసారి గ్రుడ్డివానికి
చూపునిచ్చిన దేవుని కుమారుడైన
యేసు అద్భుతశక్తిని ప్రజలు
చూశారు.

# యేసు గ్రుడ్డివానిని స్వస్థపరచుట

ఈ కథను మనము బైబిలులో

మార్కు 10, లూకా 18, యోహాను 9 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింప ు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.